తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...


హైదరాబాద్
గురువారం
08 మే 2025
సంపుటి : 2
సంచిక : 300
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# భారత్ ఆపరేషన్ సిందూర్





- పాక్ గడ్డపై బాంబుల వర్షం
- ఉగ్రస్థావరాలు క్ష్యంగా దాడులు
- కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం
- వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

వివరాలు 2లో

"భారత ఉద్ద విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది.అర్థరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదధలం ధ్వంసం చేసింది."



## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

వ్యోమికా సింగ్...సోఫియా ఖురేషి

## ఉగ్రదాడులకు బదులు ఇవ్వడం సరైనదే

ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన జగన్




## భారత్ మాతాకీ జై.. మేమంతా మీ వెంటే

- సైన్యానికి బాసటగా నిలిచిన చిత్రరంగం
- సింధూరం తిలకమే కాదు..అచంచల సంకల్పానికి చిహ్నం
- ఆలోచింప చేస్తున్న మోహన్ లాల్ పోస్ట్







## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం

హైదరాబాద్,మే7 (తరంగాలు)
పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం




అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు

హైదరాబాద్,మే7 (తరంగాలు)
'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు

## దేశంలో భయానక పరిస్థితులు లేవు



- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
-నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




ప్రభావం చూపని ఆపరేషన్ సిందూర్

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

హైదరాబాద్,మే6 తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.7 వేల కోట్లు- కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించుకున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శించారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ రావు ఫోటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ




వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

హైదరాబాద్,మే 6 ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

హైదరాబాద్,మే6: తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి

(మొదటి పేజి (తరువాయి)

బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు- మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు- వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు- స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు.

## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ- లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు-, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు- ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.

# దేవాలయాల్లో వరుస ఘటనలు



సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.

## ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

(మొదటి పేజి (తరువాయి)

గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది.కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం.

## మేం శాంతినే కోరుకుంటున్నాం


ఇస్లామాబాద్,మే6పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు. భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్టో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు.

# ఘనంగా వాసవీమాత జయంతివేడుకలు




జఫర్గడ్ ప్రతినిధి, మే 7,(తరంగాలు):ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవిమాత జయంతి వేడుకలు జఫర్ గడ్ ఆర్యవైశ్య సంఘంలో కన్నులపండువగా జరిగినవి.ప్రతి ఏటా వైశాఖ శుద్ధ దశమి రోజునజరిగే ఇట్టి వేడుకలు మరిపెడ బంగ్లావాసవిమాత పీఠం అధిపతి అనిల్ నేతృత్వంలో బుధవారం రోజున మహిళలు వాసవిమాతను కొలుస్తూ ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు.పెనుగొండ ప్రాంతానికి చెందిన కుసుమశ్రేష్ఠి,కుసుమాంబ దంపతులకు జన్మించిన వాసవాంబ పరమ శివభక్తురాలు .ఈమెనే కన్యకాపరమేశ్వరిఅని,వాసవిమాత అని పిలుస్తారు.పరమ శివభక్తురాలుగా ఉండాలనే కోరికతో వాసవాంబ అగ్నిగుండంలో దూకి ప్రాణ త్యాగం చేయడం జరిగింది.వాసవిమాతను పూజిస్తే. కష్టాలు తొలగిపోతాయని ఆర్యవైశ్యులు భావిస్తారు.ఈ జయంతి వేడుకలలో మండలానికి చెందిన ఆర్యవైశ్యులు,మండలశాఖ, గ్రామశాఖ, అనుబంద సంఘాల నాయకులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారి నిహారిక కు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



కేసముద్రం, మే 07,( తరంగాలు) కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన మెంచు పద్మ- వెంకన్న గౌడ్ దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిహారికను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు తనకి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిరణ్,కన్నయ్య,కొండేటి కళాధర్,గొడిశాల వెంకన్న,సునీత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జన్మదినమహోత్సవం వేడుకలు



కల్వకుర్తి.మే 7 తరంగాలు ప్రతినిధి

కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపర మేశ్వరి దేవాలయంలో బుధవారం వైశాఖ శుద్ధ దశమి రోజున వైభవంగా వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, పూజలు , గీతా, వాసవి మాత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణము,అమ్మవారి పల్లకి సేవ, మహిళలచే సామూహిక కుంకుమార్చన, అమ్మవారి డోలరహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు అనంతరం మంగళహారతి, అనంతరం తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఆర్యవైశ్య పట్టణ ,మండల సంఘం నాయకులు అనుబంధ సంఘాలు వాసవి క్లబ్,ఆవోప, మహిళా సంఘం నాయకులు, నాయకురాలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మున్న సీఎం రేవంత్ రెడ్డి

**నిజాలు చెప్పగలిగే నిఖార్సైన నాయకుడు**

**ప్రజలకు వాస్తవాలను చేప్పె ధ్కైర్యమున్న నేత రేవంత్‌రెడ్డి**

**పచ్చి అబద్దాలతో పాలన సాగించిన నేతలు మాట్లాడడం సిగ్గు చేటు**

**గత పాలనలో ఎలా అప్పులు చేశారో వివరించే దమ్ము బి.ఆర్.ఎస్ నేతలకుందా..?**

**రాష్ట ప్రజలకు అనా పైసా తేలేని ఈటల వ్యాఖ్యలు హాస్యాస్పదం**

**యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



వర్ధన్నపేట ప్రతినిధి, మే 07,తరంగాలు : రాజకీయాల్లో అబద్దాలు చెప్పడమే ఆనావాయితీగా మార్చిన బిఆర్ఎస్ నేతలకు రాష్ట్రంలో ఉన్న వాస్తవ పరిస్థితులు చెబుతుంటే అభినందించాల్సింది పోయి సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం పట్ల యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్తితికి గత పాలకుల పాపమే కారణమని అన్నారు. దాంతో పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా రాష్ట్రంలో వసూలు చేసే ప్రతి రూపాయిలో కనీసం పావలా కూడ ఇవ్వని పార్టీ ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ రాష్ట్రంకు ఏం సాధించారో చేప్పి సీఎం గురించి మాట్లాడాలని యాకాంతం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో చేస్తుందని గొప్పలు చెబుతున్న బిజెపి ఎంపీ లో రాష్ట్ర అభివృద్ధిలో మీ భాగస్వామ్యమేమిటో ప్రజలకు చెప్పాలని ఎద్దేవా చేశారు.

పచ్చి అబద్దాలతో పాలన సాగించిన నేతలు మాట్లాడడం సిగ్గు చేటు

కాంగ్రెస్ ఇచ్చిన రాష్ట్రంలో పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్ నేతలు చేసిన దాష్టికం అంతాఇంతా కాదని యాకాంతం దుయ్యబట్టారు.మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పూర్తిగా అప్పుల రాష్ట్రంగా మార్చిన పాపం బిఆర్ఎస్ దేనని అన్నారు. రాష్ట్రం అన్ని వర్గాలను మోసం చేసి పనులు మాత్రమే చేయించి కాంట్రాక్టర్లకే లక్ష కోట్లకు పైగా బకాయిలు పెట్టిన బిఆర్ఎస్ నేతలు రాష్ట్రంను ప్రజాపాలన లో వాస్తవాలను వివరిస్తూ ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే మరో పక్క రాష్ట్ర స్థితిగతులను ప్రజల ముందుంచుతూ నిజాలను నిఖార్సుగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు రేవంత్ రెడ్డేనని అన్నారు.

రాష్ట్రంలో పదేళ్లలో దినదినం అప్పుల ఊబిలో కూరుకుపోతుందని తెలిసినా అప్పుల మీద అప్పులు చేసి రాజభోగాలు అనుభవించిన బిఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. మోసాలు చేయడమే పాలన శ్కైలిగా మార్చకుని పాలన సాగించిన నేతలు ప్రజాపాలనపై మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రంలో ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నా నేటికి 1 ఎకరం కూడా భూమి అమ్మకుండా చిత్తశుద్ధితో రాష్ట్రంను సీఎం రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళు తున్నారని యాకాంతం వివరించారు.

వాస్తవ విషయాలను చెప్పడమే మరిచిపోయిన బిఆర్ఎస్, బిజెపి నేతలు కాంగ్రెస్ పాలనలో వాస్తవిక అభివృద్ధి, వాగ్దానాలు, పాలన అన్ని చెప్పినవి చెప్పినట్లుగా జరుగుతండడంతో ప్రజల్లో పెరుగుతున్న చ్కైతన్యాన్ని బిఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసాన్ని తెలుసుకుంటున్న తరుణంలో యావత్తు తెలంగాణను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కూతలు కూస్తూన్నారని యాకాంతం విమర్శించారు.

# రికార్డులు నమోదు చేయుని డీలర్ల పై చర్యలు తప్పవు

**జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయనిర్మల**

కేసముద్రం,మే 07,( తరంగాలు) జిల్లా వ్యవసాయ అధికారిని ఎం.విజయనిర్మల,మండల వ్యవసాది, కారి కేసముద్రం బి. వెంకన్నతో కలిసి కేసముద్రం మండలంలోని పలు ఎరువులు,విత్తనాలు దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలరు విధిగా ఎరువుల రిజిస్టర్,పిఓఎస్ స్టాక్ బ్యాలెన్స్ మరియు గోదం బాలన్స్ సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని కోరారు.ఎరువులకు సంబంధిం చిన కంపెనీ ఓ ఫామ్ లు తప్పనిసరిగా,ఎరువుల లైసెన్స్ యందు నమోదు చేసుకోవాలని సూచిం చారు.ఎరువులకు సంబంధించిన బిల్ బుక్కులు ,స్టాక్ రిజిస్టర్లు,ఇన్వైస్లు స్టాక్ బోర్డు,విధిగా మెయింటైన్ చేయాలని వారు సూచించారు.విత్తనాల మరియు ఎరువుల,నిలువలను ఎప్పటికప్పుడు మండల వ్యవసాయ అధికారి కి తెలియజేయాలని





సూచించారు.అలా చేయని పక్షంలో ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం,విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.విత్తనాలకు సంబంధించి,ప్రతి డీలరు కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను మెయింటైన్ చేయాలని సూచించారు.ఎండలు ఎక్కువగా కొడుతున్నందున, 100 మిల్లీమీటర్ల వర్షపాతం, రెండుసార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విక్రయించాలని సూచించారూ.రైతులు తొందరపడి ఎండలు అధికంగా ఉన్నప్పుడు పొడి దుక్కిలో పత్తి విత్తనాలు వేసినట్లయితే,జెన్యూ స్వచ్ఛత మరియు జర్మినేషన్ దెబ్బతిని,దిగుబడి మరియు మొలక శాతం తగ్గే అవకాశం ఉంది కాబట్టి,వంద మిల్లీమీటర్ల వర్షపాతం రెండు సార్లు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల ఎరువుల యజమానులు మరియు మండల వ్యవసాధికారి కేసముద్రం బి.వెంకన్న పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు,కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్,మే 7 తరంగాలుధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి,సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగో లు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొను గోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు, ఈ సమా



వేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి**



కేసముద్రం,మే 07,( తరంగాలు)విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి ప్రజలను కోరారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం బేరువాడ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా,ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ,నాణ్యమైన మధ్యాహ్న భోజనం,ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ,రాగి జావా,రెండు జతల బట్టలు ఇస్తూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,ప్రైవేటు పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు వాగ్య,కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పనికి ఆహారపథకంలో పాల్గొంటున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి వారిని కోరారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

**కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**




కేసముద్రం, మే 07,(తరంగాలు) బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఏఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు కార్మిక సంఘాల నాయకులు సమావేశమైన సందర్భంగా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ బడా పెట్టుబడి కార్పోరేట్లకు రెడ్ కార్పేట్ పరుస్తూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని దుయ్య బట్టారు .దశాబ్ద కాలంగా కార్మికులు ఐక్య పోరాటాల చేసి సాధించుకున్న 29 లేబర్ కోడులను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను తెచ్చి కార్మికులను బజారున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చొప్పరి శేఖర్, చాగంటి కిషన్,శివారపు శ్రీధర్, జల్లే జయరాజు, మంద భాస్కర్,మిట్ట గడుపుల వెంకన్న,వడ్డెబోయిన లక్ష్మీనరసు, బండి రాజు, దారావత్ బిచ్చు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా 'మా ఇంటి మణిదీపం..'



పాలేరు ఆర్సీ, 07మే (తరంగాలు ).మా ఇంటి మణిదీపం కార్యక్రమం పండుగలా నిర్వహిస్తున్నామని జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ సీడీపీవో కవిత అన్నారు. బుధవారం మండలంలోని కేశవాపురం శివారు దేవుని తండా గ్రామంలో నిర్వహించిన మా ఇంటి మణిదీపం కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏ దంపతులకైతే ఇద్దరు ఆడపిల్లలు పుడతారో వారిని ప్రభుత్వం అధికారికంగా సన్మానించి, ఆ ఇంట్లో వేడుక చేయాలని ప్రకటించిన నేపథ్యంలో గ్రామానికి చెందిన వడిత్యా స్వాతి, నాగరాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం బేటీ పఢావో...బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దంపతులకు ప్రశంసా పత్రం అందించి, స్వీట్లు తినిపించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ రమాదేవి, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి, అంగన్ వాడీ టీచర్లు, బుల్లి నిర్మల, పద్మ, ప్రభావతి, లక్ష్మీబాయి, ఆశా కార్యకర్త, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన డిఎంహెచ్వో బి.రవి రాథోడ్






కేసముద్రం, మే 07,( తరంగాలు) కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి బి. రవి రాథోడ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.తొలుత రికార్డులను,మందులను పరిశీలించారు.డిఎంహెచ్వో రవి రాథోడ్ కేసముద్రం వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రతక్రమంగా పెరుగుతున్నది ఏసవికాలం తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడల్లా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ తగిన జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు.

ప్రతి ఆరోగ్య,కేంద్రం,ఉపకేంద్రం, ఆశా కార్యకర్త వద్ద, ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామపంచాయతీలలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించగలరని,పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడదెబ్బ గురికాకుండా చూసుకోవాలని తెలిపారు.అంతేకాకుండా వేసవికాలంలో వచ్చే వాదులపై పర్యవేక్షణలో జిల్లాస్థాయిలోప్రాథమికఆరోగ్య కేంద్రంలో స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని,అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.డ్రై డే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైనికులరా మేమంతా మీ వెంటే

**జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

మహబూబాబాద్, మే 07, (తరంగాలు) సైనికులరా మేమంతా మీ వెంటే అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. పహేల్గాం ఉగ్ర దాడులను నిరసిస్తూ భారత సైన్యం పాక్ పై దాడి చేసిన సందర్భంగా మహబూబాబాద్ లో భారీ ర్యాలీ తీశారు. మహిళలు సింధూరం తో ముందు నడిచారు. బాణసంచా కాల్చుతూ త్రివర్ణ పతా కం చేబూని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరా జు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రభుత్వం నిర్వహించిన సైనిక వైమానిక దాడులను స్వాగతిస్తున్నామని అన్నాడు. కాళ్ల పారాణి ఆరకుండానే వాళ్ళ కళ్ళ ఎదుట భర్తలను చంపి తమ రాక్షసత్వాన్ని చటుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈదుశ్చర్యకు ఖండిస్తూ కల్నల్ సోఫియా ఖురేషి అనే ఒక మహిళ నాయకత్వంలో పాకిస్తాన్ పై దాడి చెయ్యడం ప్రాధాన్య తను సంతరించుకుందని హర్షం వ్యక్తంచేశారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మహిళాలోకం సంతోషం వ్యక్తం చేస్తోందన్నాడు. చైనా అండతో ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు ఈరోజు నిన్న అర్థ రాత్రే కాలరాత్రి అయిం దన్నాడు. ఏదేమైనా పాక్ ఆక్రమిత కశ్మీర్ ను జయిస్తేనే పాకిస్తాన్ కు బుద్ధి వస్తుందన్నాడు. ఇకము ఒదు పాకిస్తాన్ తో దీర్ఘకాలిక యుద్ధం జరిగినా కూడా దేశంలోని ప్రజలంతా కులమత ప్రాంతాల కతీతంగా సైనికులకు అండగా ఉండాలని సూచిం చాడు. ప్రపంచ దేశాల మద్దతు కూడా మనకు అండగా ఉండడం సంతోషకారమన్నాడు

దేశంపై జరిగే దాడిని ప్రతి బిగరతియుడు కలసికట్టుగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చాడు.ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పర్శాల రవీందర్,




నాసర్, పిట్టల రాము, సాగర్, ఆవేత్ కుమార్, నారాయణ్ సింగ్, శరత్, శ్రీమన్, బాలరాజు, పిట్టల శ్రీకాంత్, మల్లేష్, అన్నంగి రవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలజిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్**

మహబూబాబాద్,మే.07,( తరంగాలు) జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. రానున్న వర్షా కాలానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కీటక జనిత వ్యాధులను నివారించడానికి ముందస్తుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని తదనుగుణముగా నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి మండలంలో, జిల్లాలో రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో



భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిగి% శీ%చాలని అన్నారు.అనంతరం ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ల తో నిర్వహించిన సమావేశములో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు చికిత్స మాత్రమే రాస్తారని, మందులు ఇవ్వాల్సిన బాద్యత, గడువు ముగిసిందా లేదా చూసుకోవాలిసిన బాద్యత ఫార్మసీ అధికారులదేనని ఆయన అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రతి రోజు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వారికి రక్త పరీక్ష శాంపిల్స్ తీసి జిల్లాలోని టీ హబ్ కి పంపించి వారి రిపోర్ట్ లు సకాలములో అందే విదంగా చూడాలని ఆయన తెలిపారు.

డాటా ఎంట్రీ ఆపరేటరులు విధిగా ప్రతి ఆరోగ్య కార్యక్రమం రిపోర్ట్ లను అంతర్జాలము లో నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ లు రాజు, పురుషోత్తమ్, గీత, శారధ, ఎంపిహెచ్ఈఓ లు స్వామి, లోక్య, గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో కార్మికుల ప్రాణత్యాగంతో కార్మిక హక్కులు సాధించాం

### లిసిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, చీమ రామకృష్ణ..



పాలేరు ఆర్సీ 07మే (తరంగాలు ). తిరుమలాయపాలెం రోజుల తరబడి కార్మికులను విరామం లేకుండా పరిశ్రమలలో వెట్టి చాకిరీ చేయించుకుంటూ పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న తరుణంలో 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో పుట్టిన కార్మికుల పోరాటంలో వేలాది మంది కార్మికులు పోలీస్ కాల్పులలో మరణించారని, వారి ప్రాణ త్యాగంతోనే రోజులు పోయి గంటల పని దినాలుగా మారిందని, పనికి తగ్గ వేతనం లభిస్తుందని, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అన్నారు.

మండల కేంద్రంలో మేడే సందర్భంగా కొక్కిరేణి స్టేజిలో తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్లో బత్తుల రాధాకృష్ణ ,చీమ రామకృష్ణ శజెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ. ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, ఇప్పటికీ కొన్ని కార్పొరేట్ సంస్థలలో వెట్టి చాకిరీ చేయించుకుం టున్నారని, పనికి తగ్గ వేతనం ఇవ్వట్లేదని ఆయన అన్నారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాడుతుందని ఆయన అన్నారు. చికాగో నగరంలో 139 సంవత్సరాల క్రితం కార్మికుల రక్తంతో తడిచిన జెండా ప్రతి సంవత్సరం మే మొదటి తారీఖున మేడే జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఎందరో కార్మికుల ప్రాణాలతో తెచ్చుకున్న కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఏకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి చావా వెంకట్రావు, సిపిఐ మండల నాయకులు గంటా వీరయ్య, పల్లెల పెద్ద రాములు, మేడ బంగారి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా

### ఇండియన్ ఆర్మీకీ మద్దుతుగా టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్న బీసీ హక్కులసాధన సమితి సభ్యులు.



నల్లబెల్లి / మే 7 / తరంగాలు:పాకిస్తాన్ టెర్రరిస్టులు పహల్గాంలోకి అక్రమంగా చొరబడి 26 మంది భారతీయులను కిరాతకంగా హతమార్చిన పాక్ టెర్రరిస్టుల స్థావరాలను ధ్వంసం చేసినందుకు ఇండియన్ ఆర్మీకీ మద్దుతుగా నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో మత సామరస్యాన్ని దెబ్బ తీయాలని చూస్తున్న పాక్ ఆటలు సాగవనీ భారత్ పై ఎలాంటి దాడులు చేసిన పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పడానికి భారత్ ఆర్మీ ప్రతి దాడి చేయడానికి సిద్ధంగా ఉండదని అన్నారు, సింధూర్ ఆపరేషన్ ఒక ట్రైలర్ అనీ ముందున్నది అసలైన సినిమా అని ఇండియా ఆర్మీ జిందాబాద్, పాక్ ఉగ్రవాదం నశించాలి,దేశం సమైక్యత సమగ్రత వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి రాజు, పాండవుల రాంబాబు,నానెబోయిన నరేష్ ,లక్ష్మణ్,బొడిగె సిద్దు,వైనాల మధు, సద్దాం,భూస కుమారస్వామి ,కడియాల క్రాంతి బొడిగె నారాయణ స్వామి, పరికి కోర్నేలు, తడక అశోక్, రేవూరి నర్సింహ రెడ్డి,కోఠి, గుమ్మడి వేణు , నన్నే సాహెబ్,కొనకటి వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి దోకూరి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాహాయం



తలకొండపల్లిమే 7 తరంగాలు ప్రతినిధి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామంలో సప్పిడి సత్తయ్య అనారోగ్యంతో ఈరోజు ఉదయం మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలనిభగవంతుని ప్రార్థిస్తూ, స్థానిక నాయకుల ద్వారా 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు,మాజీ ఉపసర్పంచ్ కమటం సురేందర్,మాజీ ఉపసర్పంచ్ ముక్తాల రవి, బాలకృష్ణయ్య, బోడ వెంకటయ్య, ముక్కాల ఈదన్న, ప్రకాష్ గౌడ్, ఆవుల్ దాస్ సత్యనారాయణ, ఇమిడి రాములు.ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరతిగతిన ధాన్యం మిల్లులకు తరలించాలి

### - సివిల్ సప్లై డీఎం శ్రీలత..



పాలేరు ఆర్సీ, 07మే (తరంగాలు ). .
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని. సివిల్ సప్లై డీఎం శ్రీలత కొనుగోలు కేంద్రాల బాధ్యులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలంలోని చేగొమ్మ, జీళ్లచెరువు కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో బస్తాలు, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా అన్నిరకాల చర్యలు తీసుకుని సమస్యను అధిగమిస్తున్నామన్నారు. తేమశాతం రాగానే వెంటనే కాంటాలు వేసి ధాన్యం మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం వెంట మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఏఈవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి అభినందనలు



తలకొండపల్లి.మే 7 తరంగాలు ప్రతినిధిపహాల్గం ఉగ్రదాడికి తగిన ప్రతిగా భారత సైన్యం నిర్దిష్టంగా ఉగ్రవాద శిబిరాలపై దాడులు జరిపిన విధానం ఈ చర్యలో అమాయక పౌరులకు ఏవిధమైన హాని కలగకుండా, కేవలం ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం తన నైతిక విధేయ తనునిరూపించుకుంది. ఉగ్రవాదంపై పోరాటంలో న్యాయమైన మార్గాలను అవలంబించినందుకు భారత ప్రభుత్వాన్ని, ముఖ్యంగా భారత సైన్యాన్ని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి అభినందించింది.భారత సైన్యం చూపిన నియంత్రణ, నైపుణ్యం, మరియు నైతిక విలువలు ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొకురి ప్రభాకర్ రెడ్డి

## ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనేశాంతి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీజడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### ఆపరేషన్ సింధూర్ లో సైనికుల పాత్ర మరువలేనిది.



తలకొండపల్లి.మే 7 తరంగాలు ప్రతినిధిప్రపంచ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతమొందిస్తేనే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో శాంతి,సామరస్యం నెలకొంటుందని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఏ దేశంలో ఉన్న నష్టం జరుగుతుందే తప్ప లాభం లేదన్నారు. ఉగ్రవాదం నిర్మూలన అంశంలో ప్రపంచంలోని అన్ని దేశాది నేతలు ఏకమై ఉగ్రవాద%శీ%ను నిర్మూలించాలని విజ్ఞప్తి చేశారు.పహాల్గం లో అమాయక ప్రజలను, పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద మూకలను వదలొద్ద ని దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వం ను కోరుతున్నారని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ లో విరోచిత దాడులు చేసిన భారతసైన్యంపాత్రమరువలేని దనికొనియాడారు.ప్రముత్తంగా ఉండి ఉగ్రవాదులు చేసే దాడులను దీటుగా ఎదుర్కొని దేశ ప్రజలను దేశాన్ని సైనికులు రక్షించాలని కోరారు.

## మహిమాన్వితుడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి



కేసముద్రం, మే 07, (తరంగాలు) కేసముద్రం మున్సిపాలిటీ పరిధి ఉప్పరపల్లి రోడ్డులో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ ప్రాంగణంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు దేవాలయ పూజారి భోజనపల్లి సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవా చనము, పంచ బ్రహ్మ ఆవాహనం, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి విశేష పూజ, జీవ సమాధి జెండా ఆవిష్కరణ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి,తంగెళ్ళపల్లి భాస్కరాచారి, బోగోజు వేణుగోపాల చారి, శ్రీరామోజు జగదీశ్వర చారి, ఆరెందుల ప్రభాకరాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం

### ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్

న్యూఢిల్లీ,మే7 పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచదేశాలకు వివరించారు. భారతదేశానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు- మిత్ర దేశాలకు వెల్లడించారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపార్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు. భారత్‌కు ఘర్షణను పెంచే ఉద్దేశ్యం లేదని, కానీ పాకిస్తాన్ తీవ్ర తరం చేయాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దోవల్ అమెరికా ఎన్ఎస్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియా ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ అధికారి షేక్ తహ్నూన్, జపాన్ అధికారి మసటాకా ఒకానోలతో మాట్లాడారు. చైనా సీపీసీ సెంట్రల్ కమిటీ- పొలిట్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడి దౌత్య సలహాదారు ఇమ్మాన్యుయేల్ బోనేతో మాట్లాడారు.

# పాక్‌తో యుద్ధ పరిస్థితులు

## ప్రధాని మోడీ విదేశీ పర్యటనలురద్దు

న్యూఢిల్లీ,మే7 పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడించినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్లు- తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇది ర్దదైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందిం చేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావ రాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే.



మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు-ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారుఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహాల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచె త్తుతున్నారు. ప్రముఖలు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు. ప్రధాని మోదీ కూడా త్రివిధ దళాలను, కేబినెట్‌ను ఈ సందర్భంగా ప్రశంసించారు.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

### పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

### కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ



న్యూఢిల్లీ,మే7 పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్షయంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

### ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి



అమరావతి,మే7 పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు-, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ 'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్

### మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్

న్యూఢిల్లీ,మే7: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

## అంతం కాదిది..ఆరంభం మాత్రమే

**- అసలు సినిమా ముందుంది**
**- ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ,మే7: అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది.

## దేశవ్యాప్తంగా 18

### విమానాశ్రయాల మూసివేత

### ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం

### విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు



న్యూఢిల్లీ,మే7: పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

## ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

**- తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌వో సంస్థ**
**-అది ఇచ్చిన ఖచ్చిత సమాచారంతోనే దాడులు**

న్యూఢిల్లీ,మే7 పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ సాగుతోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ బలమైన స్థావరం, మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. అయితే, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారతదేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయిస్తోంది.

తరంగాలు
Tharangalu Daily News Paper



## సంపాదకీయం

# భారత్ గర్జన సింధూరం మెరిసింది

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్న చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్షిృత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలొని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

- ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం
- ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ
- లక్ష్యిత దాడులనుసురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం




న్యూఢిల్లీ,మే7 పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్ పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50–100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు–.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50–100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం.మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు– చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ –టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా ÷–లగైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు– ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20–25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు– ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్–రాజౌరి–రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ– మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు– ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్
ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు– ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు– బోర్డర్ యాక్షన్ టీ–మ్, స్నైపింగ్ –టె–క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు– సమాచారం. వీటితోపాటు– ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ

- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

న్యూఢిల్లీ,మే7 పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు– సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల–కై–నా తమ మద్దతు ఉంటు–ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ–లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ–కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్'



పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటి వరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు– వార్తలొస్తున్నాయి.
బవహల్పూం ్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు– తెలుస్తోంది.

# వై టి సెంటర్‌లో మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థుల ఆవేదన



అడ్డతీగల మే 7:-**వివేక సమయం (ప్రతినిధి)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం మం డల కేంద్రమైన అడ్డతీగల లో గల వై టి సి లో సరైన సదుపాయాలు లేక విద్యార్థిని విద్యార్థులు అవస్థలు పడుతున్నారు ఐ టి డి ఏ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఈ సెంటర్ లో వివిధ రకాలు నైపుణ్య గల కోర్సులు నేర్పబడతాయి. అటువంటి ఈ సెంటర్లో సరైన బాత్రూమ్స్ లేకపోవ డంతో విద్యార్థిని విద్యార్థులు సెంటర్ నుంచి బహిరంగ ప్రదేశం లోకి వెళు తున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంటే ఈ విద్యార్థిని విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేని కారణంగా ఆరుబయట కాల కృత్యాలుకి వెళ్తున్నామని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.మరియు విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టవలసిన ఆహారాన్ని పెట్టడం లేదని,ఆహారంలో పురుగులు ఉంటున్నాయని. నాణ్యమైన ఆహారం పెట్టటం లేదని విద్యార్థిని విద్యార్థులు కూటమి మీ నాయకులకు తెలియజేయడం జరిగినది కూటమి నాయకులు హాస్టల్ ఇన్చార్జి కే. సాయి మహేష్ ని వివరణ అడగా సరైన సమాధానం చెప్పకపోగా దురుసుగా ప్రవర్తించాడు అని కూటమి నాయకులు తెలియపరిచారు. సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి వెంటనే పరిష్కార మార్గాలు మరియు సంబంధిత వారిపై తగు చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నప్రసాద వితరణ కువిరాళం



నంద్యాల జిల్లా శ్రీశైలం**వివేక సమయం (ప్రతినిధి)** ఈ రోజు బుధవారం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1, 00,000 /- బి. రాధకృష్ణమూర్తి, హైదరాబాద్ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు జి. రవికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలకు తగు రశీదు, ప్రసాదం, శేషవస్త్రం అందజేయబడ్డాయి

# దుమ్ముకొండ అటవీ ప్రాంతంలో ఎన్కౌంటర్లో ఇద్దరు మావోలిస్టులు మృతి



వై రామవరం, ,మే 7 :**వివేక సమయం (ప్రతినిధి)** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజక వర్గం వై. రామవరం మం డలంలో దట్టమైన అటవీ ప్రాంతంలో బుధవా రం మధ్యాహ్నం జరిగిన ఎన్కౌం టర్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు తెలిసింది. మండలం లోని యార్లగడ్డ పంచాయతీ శేషరాయి సమీపంలోని దుమ్మకొండ అటవీ ప్రాంతంలో బుధ వారం మధ్యాహ్నం మావోయిస్టుల కు గ్రే హ్యాండ్ పోలీసులకు జరిగిన ఎదురుకాల్పులలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిపారు. ఎదురు కాల్పులు జరిపిన అటవీ ప్రాంతంలో రెండు ఏకే 47 రైఫిల్స్ లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన మావోయిస్టులలో ఒకరు జగన్ సెంట్రల్ జోనల్ కమిటీ సభ్యుడు కాగా, ఈతనపై 20 లక్షల రివార్డు ఉందని తెలిసింది. మరో మావోయిస్టు రమేష్ డీసీఎం సభ్యుడు కాగా ఇతనిపై ఆరు లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. ఎదురు కాల్పులు జరిగిన ప్రదేశంలో పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది. గత వారంలో కొయ్యూరు మండలం కాకులు మామిడి అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు జరిగిన సంఘటన తెలిసిందేనని అన్నారు. ఆ ఎదురుకాల్పులలో మావోయిస్టులు చాకచక్యంగా తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# అల్లూరి సీతారామరాజు గారిని అవమానిస్తున్న పాలకులు అధికారులు



**వివేక సమయం (ప్రతినిధి)** మే. 7.రామగుండం దేశ స్వాతం త్ర్యం కోసం వీరోచితంగా పోరాడిన టువంటి విప్లవ వీర కిషోరం కామ్రేడ్ అల్లూరి సీతారా మరాజు గారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. అల్లూరి గారు జరిపిన సాయుధ పోరాటం స్వాతం త్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యా యం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన పోరాట యోధు డు. అలాంటి విప్లవ వీరుడి విగ్రహం ఏర్పాటు చేయాలని నాడు ప్రజాపోరాటాల ద్వారా గోదావరి ఖనిలోని రమేష్ నగర్ లో ఏర్పాటు చేస్తే జంక్షన్ల అభివృద్ధి పేరుతో రమేష్ నగర్ సెంటర్ నుండి అల్లూరి గారి విగ్రహాన్ని తొలగించారు, అనేక సార్లు అధికారులకు చెప్పిన కాని పట్టించుకోలేదు, నేడు వర్ధంతి అయినప్పటికీ కూడ ఇప్పటికి విగ్రహం ఏర్పాటు చేయకపోవడం పాలకులు, అధికారులు అల్లూరి సీతారామరాజ్ గారిని అవమానించడమే దీనికి నిదర్శనం.

# శ్రీశైల ద్వార క్షేత్రాలలో ప్రత్యేక పూజలు





నంద్యాల జిల్లా శ్రీశైలం **వివేక సమయం (ప్రతినిధి)** లోక కల్యాణం కోసం దేవస్థానం తేది బుధవారం నుండి 11.05.2025 వరకు అనగా 4 రోజులపాటు శ్రీశైల ద్వారాక్షేత్రాలలో అక్కడి అధిదేవతలకు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నది.చతుర్ద్వార అర్చనగా పిలువబడే ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి ఆయా ద్వారక్షేత్రాలలో ప్రత్యేక పూజలను జరిపించిన తరువాత చివరి రోజున అనగా 12.05.2025 శ్రీశైలంలో శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలనుజరిపించడం సంప్రదా యంగా వస్తోంది. ఈ కార్యక్రమాన్ని గిరిప్రదక్షిణ అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ అర్చనలలో ప్రతి ఆలయంలోను శ్రీస్వామివారికిమహా న్యాసపూర్వ కరుద్రాభిషేకం, శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన జరిపించబడుతాయి.ఈ విశేష కైంకర్యంలో శ్రీశైల దేవస్థానం తరుపున ప్రతీ ఆలయంలోను అక్కడ అధిదేవతలకు వస్త్రాలు సమర్పించబడుతాయి. అదే విధంగా ప్రతీ ఆలయంలోను అర్చక సత్కారం చేయబడుతుంది. ఈ సత్కార కార్యక్రమంలో ఆయా ఆలయాలలోని ప్రధాన అర్చకులకు, ఉపప్రధా నార్చకులకు దేవస్థానం తరుపున వస్త్రాలు, శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రసాదాలు మరియు సంభావన అందజేయబడుతాయి.

ఈ కార్యక్రమంలో భాగంగా 08.05.2025 శ్రీశైలక్షేత్ర తూర్పుద్వారమైన ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలోనూ, 09.05.2025 దక్షిణ ద్వారమైన కడప జిల్లాలోని సిద్ధవటంలోనూ, 10.05.2025న పశ్చిమద్వారమైన తెలంగాణా రాష్ట్ర జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపురంలోనూ, 11.05 .2025న నాగర్కర్నూలు జిల్లాలోని ఉత్తరద్వారమైన ఉమామహేశ్వరంలో పూజలను నిర్వహించడం జరుగుతుంది.

చివరగా 12.05.2025న ఈ దేవస్థానములో శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా విశేషపూజలు జరుగుతాయి.శ్రీశైలానికి నేరుగా రోడ్డుమార్గం లేని పూర్వపు రోజులలో ఈ నాలుగు క్షేత్రాల మీదుగా భక్తులు శ్రీశైలాన్ని చేరుకోవడంతో ఈ నాలుగు క్షేత్రాలు శ్రీశైల ద్వార క్షేత్రాలుగా ప్రసిద్ధికెక్కాయి

# తెలంగాణ -చత్తీస్ ఘడ్ సరిహద్దులో మరో భారీ ఎన్ కౌంటర్?



**వివేక సమయం (ప్రతినిధి)** మే. 7. 8ఇంక్లైన్ కాలని బీజాపూర్ జిల్లా, ఊసూర్ బ్లాక్ పరిధిలోని కర్రెగుట్ట కొండలలో కేంద్ర బలగాలు గత రెండు వారాలు గా విస్తృతంగా ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. ఆప రేషన్ కగార్'గా కొనసాగు తున్న ఈ ప్రత్యేక చర్యల్లో కేంద్ర బలగాలు, ముఖ్యంగా %జ౯ాఖీ% యూనిట్లు, ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దు లోని గుట్టల మధ్యలోౖెన అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేస్తున్నారు. ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.. దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ఉన్న నక్సలైట్ నేతలు, ముఖ్యంగా హిద్మా వంటి అగ్రశ్రేణి మావోయి స్టులను పట్టుకోవడం. భద్రతా వర్గాల సమాచారం ప్రకారం, ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోయి స్టుల ఉనికి ఉందన్న బలమైన సమాచారం మేరకు ముందుచూపుతో ఆపరేషన్ సాగుతోంది.ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం కర్రెగుట్టల్లో జరిగిన ఎన్ కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఘటనా స్థలంలో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నాయి.

సిఆర్పిఎఫ్ ఐజీ రాకేష్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పీ ఎన్కౌంట ర్‌ను అధికారికంగా ధృవీకరించారు. ఇక ఓ మహిళా మావోయిస్టు మృతి చెందిన ఘటనలో అధికారులు 303 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

భద్రతా బలగాలు కర్రెగుట్టల గుట్టలపై ఆధిపత్యాన్ని సాధించాయి. ధోబే కొండలు, నీలం సరాయి ప్రాంతాల్లో ఫార్వర్డ్ బేస్ క్యాంపులు ఏర్పాటు చేయగా, అలుబాక శివారులో మరో క్యాంపును ఏర్పాటు చేస్తున్నారు. ఆధునిక సాంకేతికతతో డ్రోన్లు, సిగ్నలింగ్ టవర్లు ద్వారా మావోయిస్టుల కదలికలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. %ఖ9, ఖ%3 డాగ్ స్క్వాడ్ బృందాలు భూగర్భ బంకర్ల వేట కొనసాగి స్తున్నాయి. వందల సంఖ్యలో మావో యిస్టులు ఈ ప్రాంతాల్లో బంకర్లు నిర్మించినట్లుగా సమాచారం అందడంతో, భద్రతా బలగాలు ప్రతి ఇంచు ఇంచుగా గాలిస్తు న్నారు. మందుపాతరలు, %×జుణ% బాంబులపై ప్రత్యేక నిఘా పెట్టి, ముందస్తు అపాయాన్ని నివారించేందుకు జాగ్రత్తలు తీసుకుం టున్నారు.

## ఉద్యోగుల టవర్ల నిర్మాణానికి రూ.1,732.31 కోట్ల పనులకు సీఆర్డీఏ ఆమోదం

## కోర్ క్యాపిటల్ ఏరియాలో ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు

## పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ.











**వివేక సమయం (ప్రతినిధి)** సచివాలయం, అమరావతి రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో గజిటెడ్ మరియు నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై నాలుగు ప్యాకేజీల్లో టవర్ల నిర్మాణానికై రూ.1,732.31 కోట్ల విలువైన పనుల టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెల్పిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మంగళవారం సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 47 వ సీఆర్డిఏ సమావేశం రాష్ట్ర సచివాలయ ంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో చేపట్టిన గజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు రూ.514.41 కోట్ల విలువైన టెండర్లకు, బాహ్య మౌలిక సధుపాయాల కల్పనకు రూ.194.73 కోట్ల విలువైన టెండర్లకు సీఆర్డిఏ సమావేశం లో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై తొమ్మిది టవర్ల నిర్మాణానికై రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు మరియు మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని మంత్రి తెలిపారు. 190 %మీణ% సామర్థ్యంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్ల పాటు ఆపరేషన్ మరియు నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. జాతీయ రహదారికి అనుసంధానం అయ్యే ఇ-3, ఇ-13 మరియు ఇ-15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు.

ఇ-3 సీడ్ యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మి. మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మి. ఇ-13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు మరియు 3.98 కి.మి. ఇ-15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు.

ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు

రాజదాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో పలు సంస్థలకు భూముల కేటాయింపుకు సంబందించి మంత్రుల బృందం సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ఏడు సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. న్యాయ విశ్వ విద్యాలయాలనికి 55 ఎకరాలు, క్వాంటమ్ వేలీకి 50 ఎకరాలు, ఆదాయ పన్ను శాఖకు 0.78 ఎకరాలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్ హెడ్ ఆఫీసుకి 0.40 ఎకరాలు మరియు ఐఆర్సిటిసి హెూటల్స్ కి ఒక ఎకరం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

అదే విధంగా బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూకు గతంలో 15 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, అయితే వైద్య కళాశాల నిర్మాణానికి ఇప్పుడు మరో 6 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందన్నారు. ఈ విధంగా ఇప్పటి వరకూ మొత్తం 71 సంస్థలకు 1,050 ఎకరాలను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు..




# యుద్ధం జరుగుతున్నా ఏమాత్రం జంకని భారత స్టాక్ మార్కెట్లు

యుద్ధం మొదలైనా ఏమాత్రం జంకలేదు భారత స్టాక్ మార్కెట్లు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారీగా మార్కెట్లు పడతాయని భావించిన వారి అంచనాలను తలకిందులు చేసింది.

భారత స్టాక్ మార్కెట్ల దమ్మేంతో ప్రపంచానికి తెలిసొస్తోంది. ఆఖరికి పాకిస్థాన్ తో యుద్ధం మొదలుపెట్టినప్పటికీ కూడా ఇండియా మార్కెట్లు ఏ మాత్రం జంకలేకుండా తమ దమ్మేంతో చూపించాయి. అటు, ట్రంప్ టారిఫ్స్ పెడితే,

యావత్ ప్రపంచం ఒణికిపోతే, ఇండియా మాత్రం ఏ మాత్రం తొణకలేదు. ఇదే ఊపుని చివరికి యుద్ధం సమయంలోనూ చూపించాయి. ఇవాళ (బుధవారం) సెన్సెక్స్ 105.71 పాయింట్లు లాభపడి, 80,746.78




దగ్గర ఉంటే, నిఫ్టీ 34.80 పాయింట్లు పెరిగి 24,414.40 దగ్గర క్లోజ్ అయింది.

# రూ 6 లక్షల కోట్లు ఆవిరి



ముంబై: భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపరులు బ్యాంకింగ్, ఆయిల్ సహా పలు రంగ షేర్లలో లాభాల స్వీకరణకు దిగారు. దాంతో ప్రామాణిక సూచీలు మంగళవారం నష్టాల్లో పయనించాయి. సెన్సెక్స్ ఒక దశలో 315 పాయింట్లు క్షీణించినప్పటికీ, మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి 155.77 పాయింట్ల నష్టంతో 80,641.07 వద్ద ముగిసింది. నిఫ్టీ 81.55 పాయింట్లు కోల్పో యి 24,379.60 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 16 నష్టపోయాయి. ఎటర్నల్ స్టాక్ 3.08 శాతం నష్టంతో సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, ఎస్‌బీఐ రెండు శాతానికి పైగా తగ్గాయి. బుధవారం నాడు అమెరికా ఫెడ్ రిజర్వ్ ప్రామాణిక వడ్డీ రేట్లపై నిర్ణయాన్ని ప్రకటించనుండటంతోపాటు యూఎస్-చైనా మధ్య వాణిజ్య చర్చల నేపథ్యంలో ట్రేడర్లు వేచి చూసే ధోరణిలో ఉన్నారని, దాంతో ప్రధాన సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.6 లక్షల కోట్లు తగ్గి రూ.421.31 లక్షల కోట్లకు (4.98 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.గత వారం ఐపీఓకు వచ్చిన విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ ఏథర్ ఎనర్జీ తన షేర్లను మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసింది. ఐపీఓ ధర రూ.321తో పోలిస్తే, బీఎసఈలో తొలి రోజు ట్రేడింగ్ పూర్తయ్యే సరికి కంపెనీ షేరు 5.76 శాతం క్షీణించి రూ.302.50 వద్దకు జారుకుంది.

ఐపీఓలకు సెబీ ఆమోదం: వెరిటాస్ ఫైనాన్స్, లక్ష్మీ ఇండియా ఫైనాన్స్ సహా 5 కంపెనీల తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ప్రతిపాదనలకు సెబీ ఆమోదం లభించింది. జాజూ రష్మీ రీఫ్రాక్టరీస్, రిగాల్ రీసోర్సెస్, అజయ్ పోలీ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

# ఐదేళ్లలో రూ 8 5 లక్షల కోట్ల వాణిజ్యం



లండన్ : భారత-బ్రిటన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ ఎఫ్‌టీఏతో యూకే మార్కెట్లో భారతీయ ఎగుమతిదారులకు మరింత లబ్ది చేకూరనుందని పారిశ్రామిక సంఘా లు తెలిపాయి. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత వాతావరణంలో ఈ ఎఫ్‌టీఏతో ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, ఇన్నోవేషన్ ఆధారిత పరిశ్రమలకు లాభం చేకూరనుందని ఫిక్కీ ప్రెసిడెంట్ హర్ష వర్ధన్ అగర్వాల్ అన్నారు. అంతేకాకుండా 2030 నాటికి భారత్-యూకే ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 10,000 కోట్ల డాలర్ల (రూ.8.5 లక్షల కోట్లు)కు చేర్చే అవకాశం లభించనుందని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) జాతీయ అధ్యక్షుడు సంజీవ్ పురి ఆశాభావం వ్యక్తం చేశారు. సుంకాల యుద్ధం నేపథ్యంలో రెండు దేశాల మధ్య కుదిరిన ఈ ఎఫ్‌టీఏ మరింత ప్రాధాన్యత సంతరించుకుందని సీఐఐ యూకే-ఇండియా బిజినెస్ ఫోరం చైర్మన్ కేశవ్ మురుగేశ్ అన్నారు. ఈ ఒప్పందంతో రెండు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడులకు ఉన్న ఆటంకాలూ తొలగిపోతాయని యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యూకేఐబీసీ) పేర్కొంది. ఈ ఎఫ్‌టీఏ రెండు దేశాల ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగాలు, నవకల్పనలకూ దోహదం చేస్తుందని యూకేఐబీసీ చైర్మన్ రిచర్డ్ హీల్డ్ చెప్పారు.

# చరిత్ర సృష్టించిన గుజరాత్ టైటాన్స్

## ముంబై ఇండియన్స్‌పై గుజరాత్ మరోసారి ఆధిపత్యం



ముంబై ఇండియన్స్ విజయాల పరంపరకు గుజరాత్ టైటాన్స్ ఎట్టకేలకు బ్రేక్ వేసింది. వరుసగా 6 మ్యాచ్‌లు గెలిచిన తర్వాత, ముంబై ఇండియన్స్ వాంఖడేలో గుజరాత్ టైటాన్స్‌ను సవాలు చేసింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కొంది. మంగళవారం జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా 56వ మ్యాచ్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్‌ను 20 ఓవర్లలో కేవలం 155 పరుగులకే పరిమితం చేశాడు. వర్ష ప్రభావితంతో చివరి వరకు హెచ్చు తగ్గులు ఉన్నాయి. అయితే, చివరికి వర్షం కారణంగా ఓవర్లు కుదించారు. గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్లో 15 పరుగులు అవసరం. చివరకు ఈ టార్గెట్ ఛేదించి గుజరాత్ విజయం సాధించింది.వాంఖడేలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన 156 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో గుజరాత్ టైటాన్స్ (%వీ× జం +ు%) కు మంచి ఆరంభం అవసరం. కానీ, ట్రెంట్ బౌల్ట్ తన మొదటి ఓవర్ రెండో బంతికే 5 పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. మొదటి వికెట్ 6 పరుగుల వద్ద పడిపోయిన తర్వాత, కెప్టెన్ గిల్, బట్లర్ ప్రారంభంలో తెలివిగా బ్యాటింగ్ చేయడం కనిపించింది. అయితే, గిల్-బట్లర్ జంట రెండో వికెట్‌కు 63 బంతుల్లో 72 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కానీ బట్లర్ 27 బంతుల్లో 37 పరుగులు చేసిన తర్వాత అశ్విని కుమార్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కానీ, కెప్టెన్ గిల్ ఒక చివరన నిలిచాడు. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కెప్టెన్ గిల్ 43 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 15 బంతుల్లో 28 పరుగులు చేశాడు. చివరికి జెరాల్డ్ కోట్జీ 6 బంతుల్లో 12 పరుగులు చేసి ఉత్కంఠభరితమైన విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా చేసిన తప్పుకు మొత్తం జట్టు పరిణామాలు అనుభవించాల్సి వచ్చింది. నిజానికి, వర్షం కారణంగా దెబ్బతిన్న ఈ మ్యాచ్‌లో గుజరాత్ గెలవడానికి చివరి ఓవర్‌లో 15 పరుగులు అవసరం.

# ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?

కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు 'గుడ్‌బై' ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డ పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2023లో తన 5వ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ భావించారు. కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా రిటైర్‌మెంట్ ప్రకటించకపోగా క్రికెట్‌లో మాత్రం ఆయన రిటైర్మెంట్ తీవ్ర చర్చ నడుస్తోంది. రెండు సీజన్లుగా ధోనీ తన అభిమానుల కోసం మాత్రమే ఆడుతున్నాడు. చివరి రెండు ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చే ధోని ఇప్పటికీ వికెట్ కీపింగ్‌లో ఎప్పటిలాగే చురుగ్గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో.. నాయకత్వంలో కూడా ధోనీ విఫలమవుతున్నాడనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితిలో ధోని తన రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని విస్తృతంగా చర్చ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధోని ఆట చూడటానికి అతడి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చారు. చెన్నైలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు, భార్య, పాప ప్రత్యక్షమైన విషయం తెలిసిందే.భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ విజయవంతం సాధించాడు. విజయాలకు పెట్టింది పేరుగా ధోనీ నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్‌గా ఇప్పటివరకు అతను 5 ట్రోఫీలను గెలుచుకున్న విషయం తెలిసిందే. అతను 2024లో తన కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చాడు. అప్పటి నుంచి ధోనీ చెన్నై తరపున ఆటగాడిగా మాత్రమే కొనసాగుతున్నాడు. చేతి గాయం కారణంగా రుతురాజ్ మొత్తం ఐపీఎల్ నుంచి వైదొలగడంతో ధోని మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది.ఐపీఎల్ 2025 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వారి అభిమానులకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయేది. మెగా వేలం తర్వాత జట్టు కలయిక సరిగ్గా లేదు. వరుస ఓటములతో ఈ సీజన్‌లో అత్యంత ఘోర ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో రెండు విజయాలను మాత్రమే నమోదు చేసింది. ఒకటి రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో అయితే.. ఒకటి ధోని నాయకత్వంలో గెలిచింది. ఐపీఎల్‌లో వరుసగా రెండేళ్లుగా ప్లే ఆఫ్ రౌండ్‌కు చెన్నై జట్టుఅర్హత సాధించకపోవడం ఇదే తొలిసారి. ఓటమికి ప్రధాన కారణం రాహుల్ తిరుపతి,



విజయ్ శంకర్, దీపక్ హుడాల పేలవమైన ప్రదర్శనగా చర్చ జరుగుతోంది.

# నేను రోహిత్‌ను గౌరవిస్తాను..



- మా మధ్య విభేదాలు లేవు
- టీఆర్పీ పెంచుకోవడానికి పుకార్లు
- గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఏ2047 సమ్మిట్ "టీమ్ ఇండియా - ఆల్ ఫర్ వన్, వన్ ఫర్ ఆల్" అనే సెషన్‌ను ఎంతో ఆసక్తిగా సాగింది. ఇందులో మాజీ క్రికెటర్, ప్రస్తుత టీం ఇండియా మెయిన్ కోచ్ గౌతమ్ గంభీర్ పాల్గొన్నారు. ఈ సెషన్ గంభీర్ కోచ్‌గా ప్రయాణం, భవిష్యత్తు పట్ల అంచనాలు, టీంను నడిపించడంలో సవాల్‌లు అన్నింటిపై మాట్లాడారు. అద్భుతమైన ప్రారంభంతో కోచింగ్ పదవి చేపట్టిన గంభీర్ శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన పరాజయాలు గంభీర్‌పై విమర్శలకు కారణయ్యాయి. కామెంటరీ బాక్స్‌లో కూర్చుని తనను ప్రశ్నించేవారు భారత క్రికెట్‌ను వారి కుటుంబ ఆస్తిగా భావిస్తారని అన్నారు. గాజు ఇంట్లో ఉంటూ ఇతరుల ఇళ్లపై రాళ్ళు విసిరే ముందు 10 సార్లు ఆలోచించాలని సూచించారు. మేఘా ప్రసాద్‌తో జరిగిన సంభాషణలో గంభీర్ గత ప్రయాణం గురించి, ఆటగాడి నుంచి కోచ్‌గా మారడంలో సవాళ్లు, ఒత్తిళ్ల నిర్వహణలో సమతుల్యత, నాయకత్వంపై ఫిలాసఫీ వివరించారు. 'కొంతమంది' వ్యాఖ్యాతలు, నిపుణులు తనను, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా తన పదవీకాలాన్ని విమర్శించడానికి ఏ అవకాశాన్ని ఎలా వదులుకోలేదో వివరించడంతోనే గంభీర్ ప్రసంగం ప్రారంభించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో విభేదాలు ఉన్నాయనే పుకార్లకు చెక్ పెట్టారు. సెషన్ అంతటా గౌతమ్ గంభీర్ అనేక ప్రశ్నలు సంధించారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌ను తాను మిస్ అవ్వనని చెప్పారు.

# వినోదాత్మక చిత్రం సింగిల్

నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ

'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్పూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా.



## తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట.



బాలీవుడ్ టుడు అమీర్‌తో

## అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు.



## ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్



'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్గీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు.

## షర్ట్ లేకుండా ఫైట్? పవన్ కల్యాణ్..

షర్ట్ లేకుండా ఫైట్? పవన్ కల్యాణ్.. థియేటర్లు మొత్తం తగలబెట్టేసేలా ఉన్నాడుగా!పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా.. 'సాహెూ' దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో భారీ యాక్షన్ డ్రామా ఓజీ తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని నిర్మించిన డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. బాలీవుడ్ స్టార్ ఇమ్రన్ హస్మి ప్రతినాయకుడు. తమన్ సంగీతం అందిస్తున్నాడు.



ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా 'ఓజీ'(ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) పేరుతో బాగా ప్రాచుర్యం పొందింది. షూటింగ్ ప్రారంభించి ఏడాది పూర్తై తదుపరి అప్డేట్ గురించి ఇప్పటివరకు తెలియకున్నా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రంపై ఆకాశన్నంటిన అంచనాలు ఉన్నాయి. ఇటీవలే పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేయడంతో ఇప్పుడు మరోసారి ఓసినిమా వార్తల్లోకి వచ్చింది.

## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర




చిత్రం తీస్తామని వెల్లడించి మహా సిఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాధ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.